పగుళ్లు తేలి ప్రమాదకరంగా ఉన్న సీసీ రోడ్డు

అధ్వానంగా రామన్నగూడెం పుష్కరఘాట్ రోడ్డు

పగుళ్లుతేలిన సీసీ రహదారి

ఏటూరునాగారం, జూన్ 14 : మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ సీసీ రోడ్డు అధ్వానంగా మారి ప్రమాదకరంగా ఉంది. మాజీ సర్పంచ్ దొడ్డ కృష్ణ ఇంటి నుంచి ఘాట్ వరకు ఉన్న సీసీ రోడ్డు పగుళ్లు తేలి వాహనాల రాకపోకలకు అసౌకర్యంగా మారింది. వర్షాకాలంలో పుష్కరఘాట్ వద్ద గోదావరి ప్రవాహాన్ని పరిశీలించేందుకు అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు వాహనాల్లో ఇక్కడికి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ఈ రోడ్డుపై వెళ్లడానికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతు చేయడంతో పాటు విస్తరించాలని రామన్నగూడెం వాసులు కోరుతున్నారు.

ఎస్సైని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

ఏటూరునాగారం, జూన్ 14 : ఏటూరునాగారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రాజ్‌కుమార్‌ను స్థానిక బీఆర్ఎస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఎస్సైకి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు. స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, తాడూరి రఘు, అంతటి నాగరాజు, ధన్నపునేని కిరణ్, గుజ్జేటి రాజశేఖర్, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజారావు, ఇట్టెం నాగరాజు, గండపెల్లి నర్సయ్య, మేరుగు వెంకటేశ్వర్లు, ఏనుగుల మహేశ్, వావిలాల మోహన్, చిప్ప నాగరాజు ఉన్నారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

మహదేవపూర్ (కాళేశ్వరం), జూన్ 14 : కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు ఈ నెల 20 లోగా రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏవో సుప్రజ్యోతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసే రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లతో ఆయా క్లస్టర్లలో అందజేయాలని సూచించారు.

14th Anniversary Celebrations
నమస్తే తెలంగాణ దినపత్రికకు 14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
14 వసంతాలు పూర్తి చేసుకుని
15వ వసంతంలోకి అడుగిడుతున్న నమస్తే తెలంగాణ దినపత్రికకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ములుగు జిల్లా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం - ములుగు

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్

★రామన్నపేట : 97 గజాలు, 26 Laks, 60 గజాలు G+1, 204 G+2 80 Laks, 204 G+1, 1.65 Cr, 204 OPలో 65 Laks, G+2, 1.50 Cr, 97 జజాలు, 150 గజాలు, 65Laks, 450 గజాలు- G+2, 3.65 Cr, 8096104080, 9912244025, 120 గజాలు 75 Laks.
NTW-000

పాత ఫర్నీచర్ కావలెను
★స్కూల్‌కు సంబంధించిన పాత ఫర్నీచర్ కావలెను. వెంటనే సంప్ర: శ్రీ భువనేశ్వరీ అప్పర్ ప్రైమరీ స్కూల్, సెల్: 8465877022.
NT-337020

WANTED
★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

ADMISSIONS OPEN
★GNM, B.Sc Nursing, B.Sc M.LT, B.Voc(all), B.Tech, B.Pham, Diploma-MLT, OA, OM, ANS, MIT, DIALYSIS, MPHA(M), Inter-MLT, MPHW(F), CS, A&T, PSTT Contact @ 9515137392.
NTW-000

WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★PHARMACY BOYS (Experienced)
★LAB TECHNICIANS (Experienced)
★COMPUTER OPERATORS & SUPERVISORS
Guardian Hospital, Mulugu 'X' Road, WGL. 12 to 2 PM.
NTW-522

డాక్యుమెంట్స్ పోయినవి
★ANSIA SEEMA W/o ABDUL RAHMAN MOHAMMED R/o H-No 4-1-89, Gundlagadda Jangaon Town & Mandal, Jangaon Dist గార్లవి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ Plot Doct. No 8620/2023 & లింక్ Doct. No 1572/2002 గలవి House shift చేస్తుండగా పోయాయి. దొరికినవారు సంప్ర. 9603725855.
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

HOUSE FOR SALE
★HNK బాలసముద్రం MLA క్యాంపు కార్యాలయం నుండి ఏకశిల పార్కు 40F రోడ్ నక్కలగుట్ట దగ్గర, N/S రెండువైపులా రోడ్‌లో 333 చ||గ||లలో మంచి క్వాలిటీతో నిర్మించిన G+3 భవనం 7 - 2BHK, లిఫ్ట్, 6 కార్ల పార్కింగ్, బోర్, మున్సిపల్ నల్లా, 24 గంటల నీటి సదుపాయం, లోన్, క్లియర్ టైటిల్, క్లియర్ డాక్యుమెంట్స్‌తో కూడిన గృహం 5.6 కోట్లకు అమ్మబడును. Ph: 9849829719, 9177278386.
NT-950683

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు

ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూర్యచంద్రకళ

మాట్లాడుతున్న న్యాయమూర్తి సూర్యచంద్రకళ

ములుగురూరల్, జూన్ 14 : లోక్ అదాలత్‌లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకుంటే అప్పీల్ ఉండదని, లోక్ అదాలత్ తీర్పే అంతిమ తీర్పు అని ములుగు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ ఎస్‌వీపీ సూర్యచంద్రకళ అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం ములుగు కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో మూడు బేంచీలను ఏర్పాటు చేసి 875 పెండింగ్ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. లోక్ అదాలత్‌లో కక్షిదారులు తమ కేసులను రాజీకుదుర్చుకొని ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి టీ కన్నయ్యలాల్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి గుంటి జ్యోత్స్న, డీఎస్పీలు రవీందర్, కిశోర్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాలాచారి, కార్యదర్శి భిక్షపతి, ఏపీపీ రుధిర, న్యాయవాదులు వినయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, మహేందర్, నర్సిరెడ్డి, సునిల్‌కుమార్, స్వామిదాస్, సుధాకర్, మానస, ప్రతాప్, రాజ్‌కుమార్, రాజేందర్, విజయ్ కుమార్, కావ్య, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే ఉత్తమం

భూపాలపల్లి రూరల్, జూన్ 14 : ప్రజలు రాజీ మార్గాన్ని ఎంచుకొని వివాదాలు లేనిజీవితాలు గడపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సీహెచ్ రమేశ్‌బాబు అన్నారు. శనివారం కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. రాజీ పడి కేసుల్లో నుంచి బయటపడాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి ఏ నాగరాజు మాట్లాడుతూ క్షమా గుణం కలిగిఉండడం గొప్ప విషయమన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం అయ్యాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ ఆర్ దిలీప్‌కుమార్‌నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జీ అఖిల, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి శ్రావణ్‌రావు, డీఎస్పీ సంపత్‌రావు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ప్రియాంక పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్ రమేశ్ బాబు

అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు

కాటారం, జూన్ 14 : మండలంలోని గంగారం మోడల్ స్కూల్ (కళాశాల)లో గంటల పద్ధతిలో బోధన చేయడానికి పీజీటీ, టీజీటీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. పీజీటీలు గణితం, జంతుశాస్త్రం సబ్జెక్టులు, టీజీటీ ఇంగ్లిష్ సబ్జెక్టులో అవసరం ఉందన్నారు. అర్హులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 16న పాఠశాలకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

కాటారం, జూన్ 14 : ప్రభుత్వం జీపీలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అంటూ అధికారంలోకి వచ్చిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా, నిధులు విడుదల చేయకుంటే పనులు ఎలా సాగుతాయని ప్రశ్నించారు. నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి పనులు చేయిస్తున్నారన్నారు. డీజిల్ కోసం డబ్బులు లేవని ట్రాక్టర్ల తాళాలను ఎంపీడీవోలకు అప్పగించారన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఫల సాయం మొక్కలు పెంచేందుకు అనుమతి ఇప్పిస్తాం

ఏటూరునాగారం, జూన్ 14 : మండలంలోని చిన్నబోయినపల్లి పోడు భూముల్లో ఫల సాయం అందించే మామిడి, నిమ్మ, జామ, సపోటా, దానిమ్మ, పామాయిల్ మొక్కలు పెంచేందుకు అనుమతిని మంత్రి సీతక్కతో చర్చించి ఇప్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చిటమట రఘు పేర్కొన్నారు. చిన్నబోయినపల్లి ప్రధాన రహదారి పక్కనే ఉన్న పోడు భూమిలో అడవి జాతి మొక్కలు ఉసిరి, నేరెడు, కుంకుడు, వేప, వెదురు లాంటి మొక్కలు పెంచేందుకు అటవీశాఖ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకరావడంతో మంత్రి దృష్టికి తీసుకపోనున్నట్లు తెలిపారు. ఈ మేరకు చిన్నబోయినపల్లి రైతులకు హామీ ఇచ్చి ధైర్యం చెప్పినట్లు రఘు తెలిపారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్

ఆట పాటలతో విద్యాభ్యాసం

మహదేవపూర్ (కాళేశ్వరం), జూన్ 14 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాభ్యాసం అందించనున్నట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రమాదేవి, నాగరాణి అన్నారు. శనివారం మండలకేంద్రంతో పాటు అన్నారం, మద్దులపల్లి, కుదురుపల్లి అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట' కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందుతున్న సేవలు, సౌకర్యాలు, విద్యపై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు సత్యవాణి, నిర్మల, శ్రీలత, స్వరూప, సుశీల, సుజాత పాల్గొన్నారు.

సింగరేణి పాఠశాలలోనే నాణ్యమైన విద్య

కృష్ణకాలనీ, జూన్ 14: సింగరేణి పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని కరస్పాండెంట్ కే మారుతి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో పర్యటిస్తూ పదో తరగతిలో విద్యార్థులు సాధించిన ర్యాంకులు, క్రీడల్లో సాధించిన విజయాలు, ఈ విద్యా సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలు, అత్యున్నత బోధన సిబ్బందిని నియమించినట్లు తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు

వేలాడుతున్న కరెంటు లైను

వేలాడుతున్న విద్యుత్ తీగలు

మంగపేట, జూన్ 14 : మండలంలోని కమలాపురం సుభాష్‌చంద్రబోస్ కాలనీలో విద్యుత్ లైన్ ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్నది. ఏడాది కాలంగా విద్యుత్ లైన్ వేలాడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వీధి గుండా నిత్యం ట్రాక్టర్లు, ఇతర వాహనాలు తిరుగుతుంటాయి. ట్రాక్టర్లలో హమాలీలు ప్రయాణిస్తూ ఉంటారు. వారు ఆదమరిస్తే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేయాలని కోరుతున్నారు.

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

పెద్దతూండ్లలో మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మదు

మల్హార్, జూన్ 14 : మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శనివారం పరామర్శించారు. మల్లారంలో గిర్నేని సమ్మారావు, గడ్డం సదానందం, పెద్దతూండ్ల జీపీ పరిధి కిషన్‌రావుపల్లి లో బొంతల మోక్ష శ్రీ, దండిగ రాజకొమురయ్య, రుద్రారంలో మారవేన ఓదెలు, బడితల లింగమ్మ, పగడాల రాజమల్లు, ఎడ్లపల్లి తోట ఎల్లమ్మ మృతి చెందారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఎడ్లపల్లి గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు బయ్య పోతరాజు అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు, నాగేశ్వర్‌రావు, గ్రామ అధ్యక్షుడు అవిరినేని పురుషోత్తంరావు, సీనియర్ నాయకులు వారణాసి హరిప్రసాద్, రమేశ్‌రావు, బాపురావు, బొంతల సంతోష్, నారా రమేశ్, లక్షణ్, బండా రాజు, బాలాజీ, ఇనుముల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధుపై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించం

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాటారం, జూన్ 14 : నిత్యం ప్రజల్లో ఉంటూ పేదలకు అండగా నిలుస్తున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై కాంగ్రెస్ నేతలు అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నాయకుడు జక్కు శ్రావణ్ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని పుట్ట మధు ప్రతిపక్ష నేతగా ఇటీవల ప్రశ్నించారన్నారు. ఆ పార్టీలో నాయకులు, కార్యకర్తల పరిస్థితి దయనీయంగా ఉందని వారిని పట్టించుకునే వారే కరువయ్యారని అంటే ఆయన వ్యాఖ్యలను వక్రీకరించడం సబబు కాదన్నారు. నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ పాలకవర్గాలను భర్తీ చేయకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కాటారంలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో నాయకులు కొండగొర్ల వెంకటస్వామి, ఉప్పు సంతోష్, కొండపర్తి రవి, రజాకర్, పైడాకుల మహేందర్, సతీశ్, సంపత్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో దళారుల దందా

టేకుమట్ల, జూన్ 14 : ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో దళారుల దందా కొనసాగుతున్నదని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పొన్నం భిక్షపతిగౌడ్, ఇన్‌చార్జి వేల్పుగొండ మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. లబ్ధిదారుల ఎంపికకు కాంగ్రెస్ కార్యకర్తలతో ఇందిరమ్మ కమిటీలు వేస్తే వారు నిరుపేదలను పక్కనపెట్టి అనర్హులను ఎంపిక చేస్తున్నారన్నారు. దీనిని ఖండించాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిరుపేదలకు న్యాయం చేయాలని లేకపోతే ఎంపీడీవో, కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేకల ఓంకార్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మురహరి సదానందం, అధ్యక్షుడు కొయ్యడ దామోదర్, ప్రధాన కార్యదర్శి కోడెపాక విజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలి

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గోవిందరావుపేట, జూన్ 14 : అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి అన్నారు. మండలంలోని పస్రా నాగారంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోడెం సమ్మయ్య అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చే యాలని, గిరిజన సంక్షేమ శాఖ పండిట్, పీ ఈటీ పోస్టులను అప్‌గ్రేట్ చేసి ప్రమోషన్ ఇ వ్వాలన్నారు. వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా మార్చి ఆయా పాఠశాలలకు పో స్టులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్ర ధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి, కోశాధికారి, వెంకటస్వామి, నాయకులు చెంచయ్య, కొర్ర రఘు రాం, శివరామ్, పురుషోత్తం, ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడితే ఊరుకోం

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శివ

వెంకటాపురం(నూగూరు), జూన్ 14 : బహుజనులను ఇసుక రేజింగ్ కాంట్రాక్టర్లు అధికార పార్టీ నాయకుల పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడితే ఊరుకునేది లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బహుజన సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షుడు తడికల శివ హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని బోదాపురం పంచాయతీ రామన్నగూడెం ఇసుక రీచ్‌లను బీఎస్పీ బృందం పరిశీలించింది. అలుబాకకు చెందిన బొల్లె సతీశ్ వద్ద ఇసుక రేజింగ్ కాంట్రాక్టర్ స్టాక్ యార్డు కోసం డ బ్బులు ఇస్తానని భూమి తీసుకొని డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడితున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్టాక్ యార్డు తీసుకున్నందుకు డ బ్బులు అడిగితే అధికార పార్టీ నాయకుల పేరుతో బెదిరింపులకు పాల్పతున్నారన్నారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సతీశ్‌కు న్యాయం జరిగే వరకు బీఎస్పీ అం డగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్, కేశవరావు, చంద్ర, ప్రసాదనందు ఉన్నారు.

గంగారంలో రూ.1.30లక్షలు చోరీ

దొంగలు పగుల గొట్టిన బీరువా

కాటారం, జూన్ 14 : మండలంలోని గంగారంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకా రం.. గ్రామానికి చెందిన వృద్ధురాలు సం తోషం గౌరక్క రైతు బంధు డబ్బులు, పత్తి విక్రయించగా వచ్చిన డబ్బులను ఇంట్లో దాచిపెట్టింది. బుధవారం మహాముత్తారం మండలంలోని కిష్టాపూర్‌లో ఫంక్షన్ ఉండటంతో ఇంటికి తాళం వేసి వెళ్లింది. శనివారం ఉదయాన్నే ఇంటికి వచ్చి తాళం తీసి ఇంట్లోకి వెళ్లగా బీరువా పగులకొట్టి ఉండడం, బట్టలు చిందరవందరగా కనిపించడంతో చుట్టుపక్కలవారికి విషయం తెలిపింది. వారు వచ్చి చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. క్లూస్‌టీంతో చోరీ జరిగిన ఇంటిని, వస్తువులను పరిశీలించారు. దొంగలు ఇంటి వెనకాల తలుపులు గడ్డపారతో లేపి ఇంట్లోకి చొరబడినట్లు గుర్తించారు. బీరువాలో చీరల మధ్య దాచిన రూ.1.30 లక్షలు ఎత్తుకెళ్లినట్లు గౌరక్క తెలిపింది. బంగారం కొందామని జమ చేసి ధరలు అధికంగా ఉన్నాయని డబ్బులు దాసుకుంటే దొంగలు ఎత్తుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేసింది.

హెల్మెట్ ధరించాలి

ములుగురూరల్/ఏటూరునాగారం/వాజేడు/వెంకటాపురం(నూగూరు), జూన్ 14 : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని, లేదంటే వాహనాలను సీజ్ చేసి జరిమానా విధిస్తామని ములుగు, ఏటూరునాగారం, వాజేడు, పేరూరు, వెంకటాపురం(నూగూరు) ఎస్సైలు వెంకటేశ్వరరావు, రాజ్‌కుమార్, జక్కుల సతీశ్, గుర్రం కృష్ణప్రసాద్, కొప్పుల తిరుపతిరావు శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేస్తూ హెచ్చరించారు. ట్రిపుల్ రైడ్ చేయరాదన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతి పత్రాలు ఉండాలని సూచించారు. ఈ నెల 15నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, హెల్మెట్ లేని వాహనాలను సీజ్ చేసి జరిమానా విధిస్తామన్నారు.



గవర్నర్ చేతుల మీదుగా జ్ఞాపిక అందుకుంటున్న సంపత్‌రావు

డీఆర్డీవోకు అవార్డు

ములుగురూరల్, జూన్ 14 : ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ములుగు డీఆర్డీవో, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ మట్టపెల్లి సంపత్‌రావుకు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అవార్డు అందజేశారు. ఇటీవల ములుగు జిల్లాలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించి అత్యధికంగా బ్లడ్ యూనిట్లు అందించినందుకు క్యాటగిరి-1 విభాగంలో ఈ అవార్డు, జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి, ఈవీ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

విపత్తులు ఎదుర్కొనేందుకు సిద్ధం

ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్

ములుగురూరల్, జూన్ 14 : వానకాలంలో సంభవించే ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్ తెలిపారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురైతే అత్యవసర సేవలు అందించేందుకు పోలీస్‌ల ఆధ్వర్యంలో డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎల్లవేళల అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాలు సంభవించినట్లయితే 100కు కాల్ చేసి పోలీస్‌లకు సమాచారం అందించాలని సూచించారు.

మేడిగడ్డ బరాజ్‌కు 4,900 క్యూసెక్కుల వరద

మహదేవపూర్, జూన్14 : కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ (లక్ష్మీ) బరాజ్‌కు శనివారం 4,900 క్యూసెక్కుల ప్రవాహం రాగా, మొత్తం 85 గేట్లను ఎత్తి, అంతేమొత్తంలో నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. 16.17టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం గల బరాజ్‌లో ప్రస్తుత వరద ప్రవాహం సముద్ర మట్టానికి 89.10 మీటర్ల ఎత్తులో ఉందని అధికారులు వెల్లడించారు.

సమ్మక్క బరాజ్ వద్ద తగ్గుతున్న నీటిమట్టం

కన్నాయిగూడెం : తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి నీటిమట్టం తగ్గుతోంది. శనివారం ఎగువ నుంచి 6,650 క్యూసెక్కుల వరదనీరు వస్తుండటంతో రెండు గేట్లు ఎత్తి 7,500 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బరాజ్ వద్ద గోదావరి నీటిమట్టం 75 మీటర్లకు తగ్గింది.

కోటగుళ్లు శిల్ప సంపద అద్భుతం

గణపురం, జూన్ 14: కాకతీయులు నిర్మించిన కోటగుళ్లు శిల్ప సంపద ఎంతో అద్భుతమని మేడ్చల్ జిల్లా జడ్జి మేకల అర్జున్ అన్నారు. శనివారం ఆయన ఐఏఎస్ అధికారి విశాల్ గౌతమ్‌తో కలిసి కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ కోటగుళ్ల శిల్ప సంపదను భావితరాలకు అందించాలన్నారు.

వర్షాలు కురవాలని ముసలయ్యకు పూజలు

గోవిందరావుపేట, జూన్ 14 : సంవృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పాలిట కలప తరువు అయిన లక్నవరం సరస్సు పూర్తి స్థాయిలో నిండుకోవాలని, లక్నవరంలోని గుట్టమీది ముసలయ్యకు ఆలయ ప్రధాన కార్యదర్శి గుండెమీది వ